**పత్రికా ప్రకటన** తేది.15-02-2017.

# పట్టుబడ్డ ఈవ్‌టీజర్లకు కౌన్సిలింగ్

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్ధేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో సమస్యత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం.

ఈ నేపథ్యంలో ది.15.02.2017న డిప్యూటీ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ పాలరాజు ఐ.పి.యస్ గారి ఆధ్వర్యంలో నార్త్ ఎ.సి.పి. శ్రావణి గారు, ఇన్స్‌పెక్టర్ శ్రీ సహేరా గారు 17 మంది ఈవ్‌టీజర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. వీరందరిని గత రెండు రోజులైన ది.13.02.17మరియు ది.14.02.2017వ తారీఖులలో విజయవాడలోని పలు ప్రదేశాలైన కొండపల్లి కిల్లా, కే.ఆర్.మార్కెట్, గాంధీజి కళాశాల, పండిట్ నెహ్రూ బస్టాండ్, రాజీవ్‌గాంధీ పార్క్ సమీపంలలో మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్న మరియు ఈవ్ టీజింగ్ చేస్తున్న వారిని పట్టుకోవడం జరిగింది.

జనవరి 25 నుండి ఇప్పటి వరకు 119 మంది ఈవ్‌టీజర్లను పట్టుకుని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ 119 ఈవ్‌టీజర్లలో 36 మంది 18 నుండి 20 సంవత్సరాల లోపు వారు, 45 మంది 21 నుండి 30 సంవత్సరాలలోపు వారు అంతేకాకుండా వారు, 07 మంది 31 నుండి 40 సంవత్సరాలలోపు వారు, 04 గురు 41 నుండి 50 సంవత్సరాలలోపు వారు. వీరిలో 51 మంది విద్యార్థులు కాగా, 1 ప్రభుత్వ ఉద్యోగి, 10 మంది ప్రవేటు ఉద్యోగస్థులు, ఇద్దరు వ్యాపారస్థులు మరియు 46 మంది కూలిపనులు చేసుకునేవారు.

వీరిలో 19మంది మైనర్లు కాగా మిగిలిన వారు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలలోపు వారు. వీరిలో రాఘవయ్యపార్క్ సమీపంలో 13 మందిని, కొండపల్లి ఖిల్లా సమీపంలో 12 మందిని, ఒన్ టౌన్ బస్టాండ్ సమీపంలో ముగ్గురు, కే.ఆర్ మార్కెట్ సమీపంలో 10మందిని, గాంధీజి మహిళా కళాశాల సమీపంలో 13మందిని, కే.బి.యన్. కళాశాల సమీపంలో 5 మంది, అప్సరా థియేటర్ సమీపంలో 4 మంది, పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలో 16 మందిని, రైల్వేమిక్సిడ్ హైస్కూల్ సమీపంలో 2, రాజీవ్ గాంధీ పార్క్ సమీపంలో 10 మందిని, ఎ.కే.టి.పి.యం స్కూల్ సమీపంలో 13 మందిని, ఎస్ ఆర్.ఆర్ కళాశాల సమీపంలో 11 మందిని మరియు ఎయస్.నగర్ పార్క్ సమీపంలో 15 మందిని పట్టుకోవడం జరిగింది. వీరందరికి కౌన్సిలింగ్ చేయడం జరిగింది.

ఇప్పటివరకు జీవితంలో జరిగే పొరపాట్లను మనిషి సరిదిద్దుకుని, మంచి పనులకు శ్రీకారం చుట్టాలని ఈవ్‌టీజర్లకు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరికీ కుటుంబ వ్యవస్థ ఉంటుందని అందులో తల్లిదండ్రులు, అక్కచెల్లెళ్ళు అనే బంధాలు ఉంటాయని, ఈవ్‌టీజింగ్ చర్యలు కుటుంబ సభ్యులు కూడా సహించరన్నారు. ఈవ్‌టీజింగ్ చర్యల వలన చాలా మంది మహిళలు ఆత్మహత్యలు చేసుకోవడం, చేస్తున్న ఉద్యోగాలు మానివేయడం కొన్ని సందర్భాల్లో బయటకు రావడానికి భయపడటం జరుగుతుందన్నారు. మన కుటుంబ సభ్యులు లేదా సొంత వ్యకులకు ఇటువంటి ఈవ్‌టీజింగ్ చర్యలు ఎదురైతే మనమెంత బాధపడతామో అర్థం చేసుకుని, తోటివారి ఏడుపులు మనకు ఆనందాన్ని ఇవ్వదని గ్రహించి, భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడకుండా పరివర్తన చెందాలని ఈవ్‌టీజర్లకు హితవు పలికారు. ప్రతి మనిషిలో పలు విధాలైన స్వభావాలు ఉంటాయని, మనిషి మనసులో మహిళలపై ఉన్న కొన్ని దురభిప్రాయాలు మరియు అపోహలను తొలగించాలనే ఉద్ధేశ్యంతో ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఈవ్‌టీజర్లకు తెలియజేశారు.

--- xx ---